ప్రజాశక్తి
ఆదివారం 5 నవంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఆస్పత్రి వద్ద ఆందోళన నిర్వహిస్తున్న నేతలు, కార్మికులు, కుటుంబ సభ్యులు

మృతుడు శౌరిబాబు; పాతచిత్రం

ప్రమాదవశాత్తూ ఎన్‌టిటిపిఎస్‌లో

కాంట్రాక్టు కార్మికుడు మృతి

నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన · యాజమాన్యం హామీతో విరమణ

ప్రజాశక్తి -ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో శనివారం తెల్లవారుజామున స్టేజ్ వన్‌లో ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలో ఇబ్రహీంపట్నం శక్తినగర్‌కు చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు మల్లవరపు శౌరి బాబు (35) మరణించాడు. కోల్ ప్లాంట్ స్టేజ్ 1 థర్మల్ పవర్ స్టేషన్‌లో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఎన్‌టిటిపిఎస్‌లో కోల్డ్ వ్యాగన్ల మధ్య ఇరుక్కుని మరణించారు. రెండు బొగ్గు బోగీలు కలిపే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. కోల్‌గ్రిడ్ మీద పని చేయించాల్సిన అతడిని ట్రాక్ మీద వాకీటాకీ కమ్యూనికేషన్ లేకుండా పనిచేయించినట్లు తెలిసింది. శౌరిబాబుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఐక్య ఆందోళనతో దిగివచ్చిన యాజమాన్యం

మతుడు శౌరిబాబు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ థర్మల్ విద్యుత్ పవర్ స్టేషన్ హాస్పటల్ వద్ద సిఐటియు, వైసిపి, టిడిపి, టిఎన్‌టియుసి, ఎమ్ఆర్‌పిఎస్, జనసేన పార్టీ, ఇతర కాంట్రాక్టు కార్మికులు, కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయా రాజకీయ పార్టీలు, కుటుంబ సభ్యులు ట్రేడ్ యూనియన్ నాయకులతో విటీపీఎస్ యాజమాన్యం చర్చలు జరిపింది. యాజమాన్యం తరపున మతుని కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం,

(మిగతా 6లో)

ఆందోళనకర స్థితిలో

భూగర్భ జలాలు

పెరిగిన వినియోగం...తగ్గిన నీటి మట్టాలు... · భవిష్యత్‌లో తాగు, సాగునీటి కష్టాలు !

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

భూగర్భ జలాల రీఛార్జి కావడం తగ్గిపోయింది. వాటి వినియోగం మాత్రం పెరిగింది. ఈ ఏడాది పలు మండలాల్లో భూగర్భ జల నీటి మట్టాలు గత ఏడాదితో పోల్చితే ఐదు నుంచి అరు అడుగులు లోతుకు పడిపోయాయి. దీనికితోడు ఇసుక తవ్వకాలు అధికంగా జరగడమూ నదీ పరీవాహక ప్రాంత మండలాల్లో నీటి మట్టాలు పడిపోవడానికి కారణంగా తెలుస్తోంది. నవంబర్, డిసెంబర్‌లోనూ వర్షాభావ పరిస్థితులు కొనసాగితే కొన్ని ప్రాంతాల్లో వేసవి సీజన్ ఆరంభంలోనే హ్యాండ్ పంపులు, వ్యవసాయ బోర్లు ఒట్టిపోయే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ ఏడాది అక్టోబర్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం, కాల్వలకు నీటి సరఫరా తగ్గిపోవడంతో వ్యవసాయ పంటల సంరక్షణకు భూగర్భ జల వినియోగం పెరిగిపోయింది. బోరు మోటార్లు ఉపయోగించి భూగర్భంలో నీటిని తోడి వ్యవసాయ పంటల సంరక్షణకు ఉపయోగిస్తున్నారు. జిల్లాలో 40 వేలకుపైగా వ్యవసాయ బోర్లు ఉండగా అత్యధిక సంఖ్యలో బోర్ల ద్వారా విద్యుత్ ఉన్న సమయంలో నిరంతరాయంగా భూగర్భంలో నీటిని తోడిపోస్తున్నారు. ప్రతి ఏటా వ్యవసాయ, తాగునీటి అవసరాలకు వినియోగించిన భూగర్భ జలాలు జూన్ నుంచి నవంబర్ 15 మధ్యకాలంలో కురిసే వర్షాలతో తిరిగి భూగర్భంలోకి నీరు చేరుతుంది. డెల్టా ప్రాంతంలో నదీ ప్రవాహాల ద్వారా ఫెలో ఛానల్స్ (భూగర్భ నదీ పాయలు) రీఛార్జి అవుతాయి. ఈఏడాది అక్టోబర్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కృష్ణానదిలోనూ ప్రకాశం బ్యారేజీకి దిగువకు నామమాత్రంగానే నీటి ప్రవాహం రావడంతో వినియోగానికి తగిన విధంగా భూగర్భ జలాలు రీఛార్జి కావడంలేదు.

జిల్లాలోని 25 మండలాలు, 59 ఫెజోమీటర్లు, 26 అబ్సర్వేషన్ వెల్స్ ద్వారా భూగర్భ జలవనరులశాఖ ప్రతి నెలా భూగర్భ నీటి మట్టాలను పరిశీలిస్తుంది. గత అక్టోబర్‌తో పోలిస్తే...ఈ ఏడాది అక్టోబర్‌లో భూగర్భ జలాలు అత్యధిక మండలాల్లో 2 మీటర్లకు (ఆరు అడుగులు)పైగా లోతుకు వెళ్లాయి. పెనమలూరు మండలంలో 19.38 మీటర్లకు, ఆ మండలంలోని కానూరు గ్రామంలో 23 మీటర్ల అడుగుకు వెళ్లాయి. ఆ తర్వాత నందివాడ మండలం అరిపిరాలలో 18.65 మీటర్లలోతుకు వెళ్లాయి. సాధారణంగా 20 అడుగులు (7మీటర్లలోపు) న భూగర్భజలాలను మాత్రమే సర్‌ఫేస్ మోటార్లు

(మిగతా 6లో)

రెండు మీటర్లకన్నా భూగర్భ జలాలు తగ్గిన మండలాలు

మండలం	2022 అక్టోబర్ మీటర్లు	2023 అక్టోబర్ మీటర్లు	వ్యత్యాసం మీటర్లు (+/-)
అవనిగడ్డ	2.19	4.62	-2.13
బాపులపాడు	5.51	9.35	-3.84
గన్నవరం	3.60	5.94	-2.34
ఘంటసాల	7.11	10.01	-2.90
పమిడిముక్కల	1.93	4.30	-2.36
పెడన	11.47	15.25	-3.78
తోట్లవల్లూరు	2.72	6.40	-3.68
ఉయ్యూరు	12.42	16.79	-4.37

దళిత యువకుడిపై దాడి కేసు...

టిడిపి రాస్తారోకో

హత్యాయత్నం కేసు నమోదుకు డిమాండ్

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లకు చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్‌ను కిడ్నాప్ చేసి, అమానుషంగా దాడిచేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం టిడిపి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక పేరకలపాడు అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుతో పాటు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయకుండా పోలీసులు నామమాత్రపు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రాజకీయ ఒత్తిడి మేరకు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. నందిగామ మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ రాస్తారోకోలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ పరిశీలకుడు కనుపర్తి శ్రీనివాసరావు,

(మిగతా 6లో)

ఉపాధ్యాయ ఉద్యమ నేత పిన్నమనేని రంగారావు మృతి

నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉత్తమ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమంలో ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించిన పిన్నమనేని రంగారావు (89) శనివారం తుదిశ్వాస విడిచారు.

యుటిఎఫ్ బలోపేతానికి ఆయన కృషి చేశారు. ఆయన భార్య, పెద్ద కుమారుడు గతంలోనే చనిపోయారు. చిన్న కుమారుడు సురేష్ ఉన్నారు. రంగారావు సతీమణి చనిపోయిన సందర్భంలో ఆమెపై యుటిఎఫ్ పతాకాన్ని కప్పాలని ఆయన కోరిమరీ ఘనంగా అంత్యక్రియలు జరిపించారు. ఆయన భార్య పేరు మీద మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రానికి ఒక కంప్యూటర్ కూడా బహూకరించారు. జీవితంలో అనే ఆటుపోట్లను ఎదుర్కొన్న ఆయన తుదిశ్వాస వరకూ అభ్యుదయ భావాలతో జీవించి ప్రజా

(మిగతా 6లో)

అక్రమ మద్యం పట్టివేత

528 బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ బైపాస్ రోడ్డు సమీపంలో శనివారం పోలీసులు భారీగా అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిఐ హనీష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా కారులో తరలిస్తున్న తెలంగాణ మద్యాన్ని నందిగామ పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. చందర్లపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి లక్ష రూపాయలు విలువచేసే 528 క్వార్టర్ బాటిల్స్, షిఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ హనీష్ తెలిపారు. అక్రమంగా తెలంగాణ మద్యం ఆంధ్రాలోకి తీసుకొచ్చి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ పండు దొర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం

నూతన ఎండిఒగా రమేష్ బాబు

నూతన ఎంపిడిఒను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండల పరిషత్తు కార్యాలయం మండల అభివద్ధి అధికారిగా రమేష్ బాబు శనివారం బాధ్య తలు స్వీకరించారు. మండల అభివద్ధి అధికారి రమేష్ బాబును మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ కొలుసు రమాదేవి, జడ్పిటిసి ఏసుపోగు దేవమణి శ్రీనివాస్, వైస్ ఎంపిపి కోలిక పోగు వెంకటేశ్వర్లు, కార్యాలయ పాలన అధికారి బి రాజు, ఈ వో పి ఆర్ డి మాధవి, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలిపారు.

బడ్డీకొట్టు దగ్ధం

కాలిపోయిన బడ్డీకొట్టు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని విలియం పేటకు చెందిన గాదె హనుమంతురావు రైల్వే బ్రిడ్జి పక్కన జీవనోపాధి కోసం చిన్న బడ్డీ కొట్టు పెట్టుకొని చెప్పుల వ్యాపారం చేస్తుండగా శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అ బడ్డీ కొట్టు తగలబెట్టారు. విషయం తెలుసుకున్న వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌రావు ఫైర్‌స్టేషన్‌కు సమాచారమివ్వగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారుగా 3 లక్షల రూపాయల సరుకు, రూ.70 వేల నగదు దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. విషయాన్ని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఉదయభానుతో మాట్లాడి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చేలా చేస్తామని తుమ్మల ప్రభాకరరావు తెలిపారు. బాధితుడి వెంట రాంబాబు, వినోద్, నాగేంద్రం, వాలంటీర్ నాగమణి ఉన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు పట్ల హర్షం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నట్లు మంత్రివర్గం ద్వారా ఆమోదించడం హర్షనీయమని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఒక ప్రకటన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా వివిధ పత్రికల్లో, టీవీలలో పని చేస్తున్న అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఒకేసారి పెద్ద మొత్తంలో ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం చరిత్రాత్మకమన్నారు.

బాధ్యతలను విస్మరిస్తున్న బిఎల్‌ఒలు: టిడిపి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో బిఎల్వోలు తమ బాధ్యతలను విస్మరించి విధులకు డుమ్మాకొట్టడం సరైంది కాదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. రెడ్డిగూడెం టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరో బూత్‌లో బిఎల్‌ఒలు విధులకు కావాలని హాజరు కాలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మైలవరం నుంచి రెడ్డిగూడెం మండల కేంద్రానికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయనీ అవి సర్కారి హత్యలేనని అన్నారు. అలాగే కరువు మండలాలను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కరువు మండలాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నవంబర్ 11న చలో హైదరాబాద్ ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కోరుతూ టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాంకు ఎంఆర్‌పిఎస్ నాయకులు కరపత్రం అందజేశారు. మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందా కష్ణ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

'మరోసారి వైసిపి జెండా ఎగురవేస్తాం'

మనోహర్ ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గడ్డపై మరోసారి భారీ మెజారిటీతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నందిగామ పట్టణ వైసీపీ 7 వార్డు ఇన్ ఛార్జిగా మాడుగుల మనోహర్‌ను ఎంఎల్సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రకటించారు. నందిగామ పట్టణంలోని ఏడవ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశంలో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా మాజీ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడారు. స్థానిక వైసిపి నాయకుడు బెజవాడ రాజశేఖర్‌ను జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమిస్తున్నట్లు చెప్పారు. వార్డులో నాయకులంతా సమిష్టిగా పనిచేస్తూ పార్టీ విజయానికి కషి చేయాలని సూచించారు. అనంతరం ఏడో వార్డులోని పలువురు యువకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దొంతి రెడ్డి దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో జాతీయ స్థాయి సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో రెండు రోజుల గ్రాండ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం శనివారం తెలిపారు. స్పెండ్ జాతీయ స్థాయి సెమినార్ ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ నేతృత్వంలో సెమినార్ ఈనెల 8, 9 తేదీలలో కళాశాలలో జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ టెక్నికల్ ట్రాక్ ఐడియా ఎక్స్పో, జెనరేటివ్ ఆర్టిఫిషియల్ అంటెలిజెన్స్, ఐ.ఓ.టి అప్లికేషన్స్, నెట్‌వర్కింగ్, మరెన్నో ఆధునికత, అవిష్కరణలు మరియు కంప్యూటర్ అప్లికేషన్స్‌పై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో రిజిస్ట్రేషన్‌కు కార్యక్రమ కన్వీనర్ కెఎస్‌జిఎస్ దీక్షిత్ 9494872211 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రెండు కిడ్నీలు పాడై హాస్పటల్‌లో డయాలసిస్ చికిత్స పొందుతున్న సింగినగర్‌కు చెందిన నాగబాబు (15)కు దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్‌లు ఆర్థిక సాయం అందజేశారు. వెంకట్రావ్ కుటుంబం సింగ్‌నగర్‌లో నివాసం వుంటున్నారు. తండ్రి వెంకట్రావ్ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. అయితే వీరి కుమారుడు నాగబాబు కిడ్నీతో బాధపడుతూ డయాలసిస్ చికిత్స పొందుతున్నాడు. డయాలసిస్ చికిత్స నిమిత్తం చాలా ఖర్చు చేసి ఉన్నారు సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శనివారం దీవెన ఫౌండేషన్ గ్రూఫ్ సభ్యులైన సూర్యారావుపేట ఉమెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ రంభ, హెడ్ కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో అన్యాయం

ప్రజాశక్తి- నందిగామ : రాష్ట్రంలో కరువు తాండవిస్తుంటే కేవలం కంటి తుడుపు చర్యలకు మాత్రమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కరువు మండలాల జాబితాను విడుదల చేశాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 680 మండలాలు ఉంటే దానిలో రాష్ట్ర ప్రభుత్వం 440 కరువు మండలాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి జాబితాను అందిస్తే కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆంధ్రప్రదేశ్ రైతులపై కంటి తుడుపు చర్యలు ప్రారంభించారు. కేవలం 130 మండలాలను ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా ఎక్కువ కరువు మండలాల గుర్తింపు ద్వారా రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి రాజేంద్ర, సహాయ కార్యదర్శి కట్టా చామంతి, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని పోలంపల్లి గ్రామంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకులో రోజువారి వేతనంపై పనిచేసే మహిళను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టిఎఎన్‌టి యుసి అధ్యక్షులు కిలారి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆ గ్రామానికి చెందిన రజిత ఐదేళ్లుగా బ్యాంకులో నిజాయితీగా పనిచేస్తుందని ఆమె భర్త టిడిపికి అనుకూలంగా ఉంటున్నాడని నెపంతో పలువురు నేతలు ఒత్తిడి చేసి తొలగించారని తెలిపారు. దీంతో బ్యాంక్‌లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బ్యాంకు మేనేజర్ సురేష్ బాబు సోమవారం నుంచి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేడు యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - వత్సవాయి : నవంబర్ 5న ఇబ్రహీంపట్నంలో జరిగే యుటిఎఫ్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశాలకు పెనుగంచి ప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట మండలం ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు అజ్మీర్ శ్రీనివాసరావు వెంకటేశ్వర తెలిపారు. ఇబ్రహీంపట్నంలో విటిపిఎస్ ఎ కాలనీలో ఎస్‌విసిటి కళ్యాణ మండపంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. **నందిగామ :** యుటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని యుటిఎఫ్ నందిగామ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎంవిఎస్ఎన్ బెనర్జీ, చిన్నం నరసింహా రావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, కార్యదర్శి ఎస్‌సి మనోహర్ కుమార్, సిఐటియు నాయకులు డివి.కృష్ణ, హాజరవుతున్నట్లు తెలిపారు.

డోజర్‌తో వాకింగ్ ట్రాక్ క్లీన్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్‌ను శనివారం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డోజర్‌తో పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించారు. డోజింగ్ చేసిన ట్రాక్ మీద వాటరింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం శ్రీరామ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరి విజయవంతం కోరుతూ ప్రచారం

విజయవాడలో...

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 17వ డివిజన్ రాణిగారితోటలో ఈ నెల 15న నిర్వహించే సీపీఎం ప్రజా రక్షణ భేరి సభను విజయవంతం చేయాలని శనివారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం తూర్పు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.కష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, డి.వరప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. ప్రజా రక్షణ భేరి ప్రదర్శన, బహిరంగ సభలో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలని కోరుతూఎన్.టి.ఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో చుట్టుగుంట సెంటర్, బిఎస్ఎన్ఎల్ సెంటర్, ఎస్ఆర్ఆర్ కాలేజీ అడ్డాల్లో కరపత్రం ద్వారా ప్రచారం, గ్రూప్ మీటింగులు శనివారం జరిగాయి. **వీరులపాడు :** మండలంలో జుద్దూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 జరిగే బహిరంగ సభ జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** ఈ నెల 15న విజయవాడ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సిపిఎం ఆధ్వర్యంలో జరగబోయే ప్రజారక్షణభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ రెడ్డిగూడెం మండలంలో గల అన్ని గ్రామాల్లో శనివారం ఆ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రింగ్ సెంటర్లో హాకర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం ప్రజా రక్షణ భేరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ విఠల్ రావు, హాకర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి రమణ, కోశాధికారి యు నవీన్ హాకర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య సిబ్బంది, ఇతర కార్మికులతో కలిసి ప్రజా రక్షణ భేరి బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు భూషణం మాట్లా డారు. **పెనుగంచి ప్రోలు :** పెనుగంచిప్రోలులో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కోట కళ్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనుగంచిప్రోలు మండల కార్యదర్శి వల్లబుదాసు గురవయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యుల దారా.నాగేశ్వరరావు పాల్గొన్నారు. **వత్సవాయి :** సిపిఎం ప్రజారక్షణభేరి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ పిలుపునిచ్చారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని డివిఆర్ నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో శనివారం గోడప్రతులను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్. శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమోజు నాగమణి, పాల్గొన్నారు.

పెనుగంచి ప్రోలులో...

వీరులపాడులో...

జగ్గయ్యపేటలో...

విజయవాడలో...

ఇబ్రహీంపట్నంలో...

కంచికచర్లలో...

ఎస్‌సి యువకుడిపై దాడికి టిడిపి నిరసన

అవనిగడ్డలో...

గుడివాడలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : కంచికచర్లలో ఓ ఎస్ సి యు కోడ్ పై వైకాపా రౌడీ మొకలు దాడి నీచమైన చర్య అని దాడిని ఖండిస్తూ టిడిపి ఆధ్వర్యంలో రాజీవ్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఆ యువకుడ్ని కారులో ఎక్కించుకొని గంటల తరబడి తిప్పుతూ కొడుతూ తిడుతూ మంచి నీళ్ళు అడిగితే మూత్రం పోయడం పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇంత జరిగిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేసును రాజీ ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి దళితులపై దాడులు ఎక్కువైపోతున్నాయని, ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, నిందితులను మంత్రి ఆదిమూలపు సురేష్ రక్షించడం నీచమైన చర్య అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, పార్టీ నాయకులు మేడికొండ విజయ్ ,బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళితులపైనే దాడులు చేయిస్తున్నాడని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ తెలుగుదేశం పార్టీ వెనిగండ్ల రాము కార్యాలయంలో శనివారం దళిత నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న సుధాకర్, నిన్న ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ సుబ్రమణ్యం, నేడు కాంద్రు శ్యామ్‌లపై దాడులు జరిగాయన్నారు. అంతే కాకుండా దళితులకు సంబంధించిన 27 పథకాలను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించారు. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల అభ్యున్నతికి ఉపయోగించాల్సిన నిధులను దారి మళ్ళించారన్నారు. తాను దళితుల పక్షపాతిని అని చెప్పుకునే జగన్ రెడ్డి దళితులపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రామాపురం మాజీ సర్పంచ్ అందుగల యేసు పాదం, దళిత నాయకుడు గడ్డం ప్రకాష్ దాస్, గూడపాటి వెంకటేశ్వరరావు, తమిరిశ మాజీ సర్పంచ్ మద్దాల కరుణాకర్ రావు, వేసుపోగు ఇమ్మాన్యుల్, కొండంబత్తిన రవి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7న బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-మొవ్వ: ఈ నెల 15వ తేదీ విజయవాడలో జరగనున్న ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల 7వతేదీన మొవ్వ మండ లంలో సిపియం మండల శాఖ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని ఆపార్టీ సీనియర్ నాయకులు శీలం నారాయణరావు కోరారు. మొవ్వ మండలంలోని నిడుమోలులో ప్రారంభమయ్యే బైకు ర్యాలీ మంత్రిపాలెం, అవిరిపూడి, చినముత్తేవి, అయ్యంకి, పెడసనగల్లు, భట్లపెనుమర్రు, కూచిపూడి, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ మీదగా కోసూరు వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మద్దుల బసవారావు ఉప్పలపు వెంకటాద్రి, సిఐటియు నాయకులు కాకి రాజశేఖర్, మహిళా నాయకురాలు చేబ్రోలు బసవపూర్ణమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని రేమాల వారి పాలెం గ్రామానికి చెందిన చోడిశెట్టి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద ఉంటుండగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్రాం శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా భోగాది శివ విష్ణు వర్ధన్ వారి మిత్ర బృందం అండ్ రెడ్డి హరి జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన రూ పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంకట్రామ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, మతి రాజా, ఎర్రం శెట్టి నాగ పవన్ పాల్గొన్నారు

ఇన్చార్జి ఎండిఓగా బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల ఇంచార్జి ఎంపీడీఓగా చిన్న రాట్నాలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఘంటసాల మండల పరిషత్ అభివద్ధి అధికారి (ఎంపీడీఓ)గా పని చేస్తున్న సుబ్బారావు పదోన్నతిపై గుడివాడ డివిజనల్ డవలెప్మెంట్ అధికారిగా బదిలీపై వెళ్లారు. చల్లపల్లి ఎంపీడీఓగా ఉన్న చిన్న రాట్నాలు ప్రస్తుతం ఘంటసాల మండల పరిషత్ ఇంచార్జి అభివద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించగా, ఈఓపీఆర్డీ గుత్తికొండ కిషోర్, మండల పరిషత్ ఏఓ శ్రీనివాస చంద్, మండల పరిషత్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు కె.శ్రీనివాసరావు, శివాజీ, పంచాయతీ కార్యదర్శులు పలువురు అధికారులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

రాట్నాలును సత్కరిస్తున్న అధికారులు

పేద కళాకారులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఎన్నో వందల ప్రదర్శనలు చేసి నాటకాలు లేక ఆకలితో ఉన్న కళాకారులకు శనివారం మచిలీపట్నం లంకిశెట్టి కార్యాలయంలో ఆర్థిక సహాయం అందజేశారు. దుర్గా మల్లేశ్వరి కళా పీఠం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో పలు సాంఘిక, పౌరాణిక నాటకాల్లో పలు పాత్రలు పోషించిన అవనిగడ్డకు చెందిన లింగం రామచంద్రరావు, అర్తమురుకు చెందిన కే జనార్దన్ రావు, , చిన్నాపురం చెందిన పిట్ల నిర్మల, మచిలీపట్నం కి చెందిన సిద్దాబత్తుల నాగమల్లేశ్వరి నటులు వత్తి పరమైన నాటకాలు లేకపోవడం వలన పేదరికంతో ఉన్నారు. వారిని గుర్తించిన మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, కష్ణాజిల్లా పోలీస్ సంక్షేమ సంఘం మేనేజర్ కే.ఎస్.అర్. మూర్తి, విశ్రాంత రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ చలమలశెట్టి గాంధీ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పైడిపాటి రాందేవ్ కలిసి వద్ధ కళాకారులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

సాయం అందిస్తున్న దృశ్యం

జిల్లా కబడ్డీ జట్టుకు ఆరుగొలను విద్యార్థి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : చదువుతో పాటు ఆటల్లో కూడా ఆసక్తితో పాల్గొని కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించివచ్చని హెచ్ఎం దుర్గా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. అరుగొలను హైస్కూల్కు చెందిన విద్యార్థి జి.వికాస్ కష్ణాజిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికవడం పట్ల హెచ్ఎం టి. దుర్గాప్రసాద్ శనివారం విద్యార్థి వికాస్ ను అభినందించారు. ఎస్జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అధ్వర్యంలో అక్టోబరు 30వతేదీన జరిగిన ఎంపిక పోటీల్లో వికాస్ అత్యుత్తమ ప్రతిబ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడని పీడీ జి. నాగ సుబ్బారావు వివరించారు. క్రీడాస్ఫూర్తిని మెరుగుపర చు కుంటూ మరిన్ని విజయాలు సాధించాలని అభిల షిస్తూ ఎంపికైన విద్యార్థితో పాటు కోచ్ నాగ సుబ్బారావును పలువురు గ్రామ ప్రముఖులు అభినందిం చారు.

కైకాల సత్యనారాయణ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-గుడివాడ : మహానుభావుడు కైకాల సత్యనారాయణ మరణించిన, విగ్రహ ఏర్పాటు ద్వారా చిరకాలం జీవించే ఉంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శనివారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సెంటర్‌లో కాపు సేవా సమితి, పట్టణ కళాకారుల సంఘంల ఆధ్వర్యంలో పది అడుగుల మాజీ ఎంపి, సినీనటుడు కైకాల సత్యనారాయణ కాంస్య విగ్రహ నిర్మాణానికి కాపు సంఘ నేతలు, కళాకారులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ మన ప్రాంతవాసి అయిన కైకాల సత్యనారాయణ మహానుభావుడన్నారు. ఎటువంటి పాత్రనైనా అవలీలగా నటిస్తూ నవరస నట సార్వభౌముడుగా సినీ రంగంలో శిఖరాగ్రాన నిలిచిన కైకాలతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. కౌతవరంలో జన్మించిన కైకాలకు గుడివాడ ప్రాంతమంటే ఎంతో మమకారమని, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన 13 నెలల కాలంలో గుడివాడ అభివద్ధికి ఆయన ఎంతో కషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సేవా సమితి అధ్యక్షుడు నల్లగంచు రాంబాబు, పట్టణ కాపు సంఘ పెద్దలు పాలేటి చంటి, పొన్నూరు రామకష్ణ పాల్గొన్నారు.

టిడిపి నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినూత్న రీతిలో తమ నిరసనలు వ్యక్తం చేసారు.మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు రూపొందించిన హ్యాపీ దీపావళి.. సైకో దిగిపోవాలి స్టిక్కర్లను శుక్రవారం విడుదల చేశారు. స్థానిక ఏటీఎం సెంటరులో స్టిక్కర్లు చేతబూని నినాదాలు చేశారు. అనంతరం ద్విచక్ర వాహనాలకు స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాములు కష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని ఐలూరు శివారు కనిగిరిలంక గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.71,250 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.విశ్వనాధ్ తెలిపారు. అదేవిధంగా రొయ్యూరు,వల్లూరు పాలెం గ్రామాలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని ఉన్నతాధికారుల దష్టికి తెలిపామని ఎస్ఐ.పి.విశ్వనాధ్ తెలిపారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : బాణసంచా విక్రయంలో అనుమతులు లేకపోతే చర్యలు తీసుకుంటామని గుడివాడ డి.ఎస్.పి పి శ్రీకాంత్ ఆదేశించారు. గుడివాడ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బాణాసంచా విక్రయ షాపును గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా యజమానులకు తగిన జాగ్రత్తలు దీపావళి సందర్భంగా సూచించారు. ఎవరైనా ఈ దీపావళికి అక్రమ మార్గంలో దీపావళి సామాను తయారుచేసిన ,అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భద్రత దష్ట్యా అన్ని నియమాలు పాటించాలని కోరారు. టూటౌన్ సిఐ తులసీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శనివారం రూరల్ మండలంలోని మహిళలుకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిపి గద్దె పుష్పరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మొదటి బ్యాచ్ 20 మందికి 15 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం బ్యాచ్‌లుగా శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుండి 35సంవత్సరాలలోపు వారు అర్హులని, ఈ సందవకాశాన్ని రూరల్ మండల మహిళాలు సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యాక్రమంలో ఎంపిడివో వెంకటరమణ, జడ్పీటీసీ గోళ్ళ రామకష్ణ ,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తోట నాగమున్నిమా, వైసిపి నాయకలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-గన్నవరం : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని అకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో మాట్లాడి ఆరాతీశారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా లేదా, సమయానికి వైద్యం అందుతుందా అని రోగులతో మాట్లాడి సంతప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీ సేవలు గురించి ప్రత్యేకంగా తెలుసుకున్నారు. ఆస్పత్రికి ప్రతిరోజు ఎంతో మంది రోగులు వస్తున్నారు, ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. అనంతరం డాక్టర్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ క్రమంగా విధులు నిర్వహిస్తూ రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎక్కువగా పేదలే ప్రభుత్వాస్పత్రికి వస్తారని వారితో సంయమనంగా వ్యవహరించాలన్నారు. గైనిక్, అనస్థీషియా, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. హాస్పిటల్ ఇన్ఛార్జి డాక్టర్ పి. శారమ్మ పాల్గొన్నారు.

ఆలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం మల్లాయి చిట్టూరు శివారు మామిడి తోట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ సీతా రామ మందిర నిర్మాణానికి తాడేపల్లి గ్రామ వాస్తవ్యులు మొవ్వ స్వర్ణకుమారి - శ్రీరామ్మూర్తి దంపతులు రూ.45,000 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను సత్కరించారు. గ్రామంలో నిర్మించే కోదండ సీతారామ మందిర నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునందించాలని ఆలయ కమిటీ కోరింది.

శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ఆరోగ్య సురక్ష కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి టీడీపీకి అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. శనివారం పశ్చిమ నియోజకవర్గంలోని 35, 48, 52, 56 డివిజన్లలోని నాలుగు సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెయ్యవలసిన పనుల గురించి పురందేశ్వరి మాట్లాడాలన్నారు. జగనన్న పాలనలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి -తిరువూరు : మండలంలోని చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివద్ధి కమిటీ సమావేశం చైర్మన్, తిరువూరు మండల పరిషత్ అధ్యక్షులు గద్దల భారతి అధ్యక్షత శనివారం జరిగింది. ఈ సంధ్బంగా ఆమె ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారినపడకుండా చూడాలన్నారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా పంచాయతీ పాలక వర్గంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా రోగులకు సత్వర సేవ లందించాలని సూచించారు. ఇటీవల జరిగిన జగన్నన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు విజయవంతమైనందుకు సిబ్బందిని ఎంపిపి అభి నందించారు. ఈ కార్ర్యమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, కష్ణ ప్రసాద్, దీవెనమ్మ, చందారాణి, పద్మావతి, మధు సూదనరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు 'శతఘ్ని' గ్రంథావిష్కరణ

విజయవాడ : శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్, కవి సింగంపల్లి అశోక్ కుమార్ రచన శతఘ్ని (అసి కవితలు) గ్రంథావిష్కరణ 'ఆలోచన' సంస్థ నిర్వహణలో ఈ నెల 6 సాయంత్రం 6 గంటలకు ప్రెస్‌క్లబ్‌లో జరుగనున్నట్లు సభ్యులు బి.ఆంజనేయులు తెలిపారు. సమకాలీన సమస్యలపై సంధించిన కవితా అస్త్రం 'శతఘ్ని'. ప్రముఖ సాహితీవేత్త, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఉపాధ్యక్షులు దేవేంద్ర గ్రంథావిష్కర్తగా, ఎక్స్ రే కొల్లూరి సభాధ్యక్షతన, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరసవిల్లి కష్ణ, జనసాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివి కుమార్, సాహితీ స్రవంతి ఉపాధ్యక్షులు సత్యాజీ వక్తలుగా ప్రసంగిస్తారని తెలిపారు.

మైనార్టీలకు మేలుచేస్తున్న సిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆర్థికంగా వెనుకబాటుకు గురైన మైనారిటీలకు మేలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందరికీ ఆపద్బాంధవుడిగా నిలిచారని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ అన్నారు. శనివారం అలీనగర్‌కు చెందిన షేక్ నజీమున్నిస్సా వివాహ ఖర్చుల నిమిత్తం మైనారిటీ సంక్షేమ శాఖ నుండి ఆర్థిక సహాయాన్ని ఆమె తండ్రి షేక్ అబ్దుల్ అజీమ్‌కి గౌస్ మొహిద్దిన్ అందజేశారు.

వాకథాన్

వాకథాన్‌లో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ విజిలెన్స్ అవగా హనా వారోత్స వాలలో భాగంగా నగరంలోని బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో వాకథాన్ కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. వాకథాన్‌ను సర్కిల్ హెడ్ డిజిఎం అభిజిత్ సిన్హ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా బ్యాంకు ఆధ్వర్యంలో పలుచోట్ల అవగాహన కల్పిం చేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. సిబ్బంది అందరూ అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు.

ఎ.కొండూరును కరువు మండలంగా ప్రకటించాలి

ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన వరి పత్తి పంటలు చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోయాయని దీంతో రైతులు పూర్తిస్థాయిలో తీవ్రంగా నష్టపోయారని అందువల్ల ప్రభుత్వం వెంటనే ఎ.కొండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఎం సెక్రటేరియట్ సభ్యులు పివి.ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం రక్షణ భేరి ప్రచార యాత్ర మండలంలోని మాధవరం గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాధవరం గ్రామ సమీపాన నీరు లేక పూర్తిగా ఎండిపోయి పశువులు మేస్తున్న వరి పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో అన్ని మండలాల్లో వర్షపావ పరిస్థితులు వల్ల పంటలు ఎండిపోయి కరువు పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం మాత్రం జిల్లాలో రెండు మండల లనే కరువు మండలలుగా ప్రకటించిందని ఆరోపించారు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జిల్లాలో ఉన్న రైతులను మోసగించడమే అన్నారు. కరువు పరిస్థితులు నెలకొన్న తరుణంలో రైతుల రుణాలను రద్దుచేసి కొత్త రుణాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో రెండు అంగన్వాడీ కార్యకర్తలకు, 10 అంగన్వాడి సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దరఖాస్తులు చేసుకోవాలని అసిస్టెంట్ సిడిపిఒ పి.కష్ణకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని తుర్లపాడు-1 అంగన్వాడీ కేంద్రం ఎస్‌సి, రామచంద్రాపురం అంగన్వాడీ కేంద్రంలో బిసి ఎ వివాహిత మహిళలకు, అంగన్వాడి సహాయకులకు కొణమాత్మకూరు, అంగన్వాడీలో ఒసి జనరల్ మహిళ, కంచెల-2లో ఎస్‌సి మహిళ, తొర్రగుడిపాడు అంగన్వాడీ కేంద్రంలో ఒసి జనరల్, చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఎస్‌సి, ముప్పాళ్ళ-2లో ఒసి జనరల్, తోర్లపాడు-1లో ఎస్‌సి మహిళకు, వీరులపాడు మండలం దొడ్డ దేవరపాడు-2 లో బీసీ బీ, అల్లూరు-1 లో ఎస్సీ, జుజ్జూరు-3 లో ఓసి జనరల్ మహిళలకు, నందిగామ ఏడవ వార్డు కొత్త హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో ఎస్సీకి, స్థానిక వివాహిత మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని అసిస్టెంట్ సిడిపిఓ తెలిపారు. 2023 జూలై ఒకటో తేదీనాటికి 35 సంవత్సరాలు నిండి 10వ తరగతి పాసైన మహిళలు, వారి ఆధార్, నివాసం, కులం విద్యా అర్హత, ధ్రువీకరణ పత్రాలతో గడువు తేదీలోపు నందిగామ బిసి కాలనీ సమీపం లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలని అసిస్టెంట్ సిడిపిఒ కృష్ణ కుమారి తెలిపారు. **వత్సవాయి :** మండలంలోని వత్సవాయి ఏడవ సెంటర్, ఆలంపల్లి రెండవ సెంటర్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఒ కే.నాగమణి ప్రకటనలో తెలిపారు. వత్సవాయి ఏడవ సెంటర్లో పోస్టుకు బిసి ఏ పోలంపల్లి టు పోస్టుకు ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వాలని అని తెలిపారు. **మైలవరం :** మైలవరం ప్రాజెక్టు పరిధి లోని అంగన్వాడీ సహాయకురాల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు సమగ్ర శిశు అభివద్ధి సేవా పథక అధికారి కె.పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పరిధి లోని ఇబ్రహీంపట్నం మండలంలోని త్రిలోచనపురం బీసీ డి.దాములూరు ఒసి బిసి ఇ.జి.కొండూరు మండలంలోని తెల్లదేవరపాడు ఎస్‌సి అభ్యర్థులు దరఖాస్తు చేసుకొచ్చన్నారు.

53వ డివిజన్‌లో 'భవిష్యత్‌కు గ్యారంటీ'

వన్‌టౌన్ : జగన్‌రెడ్డి పాలనలో ఘోరంగా దెబ్బతిన్న రాష్ట్రం బాగుపడా లన్నా, ప్రజలు బతకాలన్నా తెలుగు దేశం - జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలుగుదేశం పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ అన్నారు. శనివారం బాబు షూరి టీ - భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 53వ డివిజన్‌లో అధ్యక్షులు రావూరి సత్యనా రాయణ, ప్రధాన కార్యదర్శి తిరువాయి పాటి మధుసూదనరావు, క్లస్టర్ ఇంచార్జ్ కనకరావు, యూనిట్ ఇంచార్జ్ సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో 190, 204 బూత్ ఇన్‌చార్జ్‌లతో కలిసి ఇస్లాం పేటలో కార్యక్రమం నిర్వహించారు.

8న విద్యా సంస్థల బంద్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్ర మను ప్రయివేట్ పరం చేయొద్దని 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా విద్యార్థి, యువజన కమిటీల ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ భవన్‌లో గోడ పత్రిక ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి సి.హెచ్. వెంక టేశ్వరరావు, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఐ.రా జేష్, మాట్లాడారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యయన్నారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్తాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామిలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యంతో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన చేసిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. సోమేశ్వ రరావు, ఏఐవైఎఫ్‌నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యూనిట్ నూతన కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, ప్రజాశక్తి-విజయవాడ : ఈ రోజు విజయవాడ గవర్నర్పేటలోని రెవెన్యూ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా , విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నూతన కార్యవర్గాలకు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్, అంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు మాట్లాడారు.

నూతన కార్యవర్గం:

మొత్తం 38 మంది కార్యవర్గ సభ్యులతో వివిధ కేడర్లలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రిప్రజెంట్ చేసే విధంగా ఏకగ్రీవ తీర్మానించారు. ఎన్నిక కాబడిన సభ్యుల వివరాలు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యూనిట్ అద్యక్షులు టి నాగేశ్వరరావు , అసోసియేట్ ప్రెసిడెంట్ జి ప్రకాష్ సాగర్, వైస్ ప్రెసిడెంట్స్ కె. శారద రాణి తదితరులు, .ప్రధాన కార్యదర్శిగా సలీం అహమ్మద్, కార్యదర్శులుగా పి.వి సత్యనారాయణ, పి. మధుసూదనరావు, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం పక్షాన కోశాధికారి ముద్దాడ రవి, ఉపాధ్యక్షులు, జి. హెలెన్, జి.ఎస్.కే. దేవరాయలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

10 వరకూ ఇగ్నో పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిసెంబర్ 2023లో నిర్వహించే టర్మ్ ఎండ్ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించే పరీక్ష ఫీజు గడుపు తేదీ ఈనెల 10వ తేదీ వరకూ పొడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే 11వ తేదీ నుంచి రూ.1100 ఆలస్య రుసుముతో ఆన్‌లైన్ ద్వారా ప్రాంతీయ కేంద్రంలో నేరుగా చెల్లించాలన్నారు. డిసెంబర్ సెషన్‌కు సమర్పించే అసైన్‌మెంట్ తేదీని కూడా ఈనెల 30 వరకు పొడిగించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణం లో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో గాని 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలియజేశారు.

దళిత యువకుడిపై దాడికి ఖండన

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందని టిడిపి నియోజకర్గ కన్వీనర్ శావల దేవదత్తు అరోపించారు. కంచికచర్లలో దళిత యువకుడు శ్యామ్ కుమార్‌ను చిత్రహింసలకు గురిచేసిన సంఘటనను దత్తు తీవ్రంగా ఖండించారు. తిరువూరులోని టిడిపి కార్యాలయంలో ఎస్‌సి సెల్ అధ్వర్యంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో దత్తు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో దళితుల పై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెచ్చరిల్లిపో యాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు మోదుగు వెంకటేశ్వర రావు, పగిడిపల్లి కిరణ్ కుమార్, కె.మురళీ, మామిడి శరత్, ఇంజమర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా కొత్తపేటలో గంగానమ్మవారి దేవస్థానం నందు వాండ్రాసి నానాజీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, జనసేన నగర అధ్యక్షుడు, పశ్చిమ ఇన్‌చార్జ్ పోలిన వెంకట మహేష, తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్,పాల్గొన్ని అన్నదా నాన్ని ప్రారంభించారు.

జగనన్న సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం కేంద్రంలో జుజ్జూరు గ్రామంలో నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి సాయిబాబు తహాశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది, అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో జగనన్న సర్వే కార్యక్రమం ఎలా జరుగుతుంది ఇప్పటివరకు ఎలా నిర్వహించారు. అనే స్థానిక అధికారులతో తెలుసుకొని ప్రభుత్వ ఆదేశాల గానే ఉన్నా జగనన్న సర్వే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 156 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కొత్త ఓట్లు నమోదు వివరాలు తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఆశానాయక్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మేస్తున్న పొగ

- ఎమ్మెల్యే వంశీ ఆదేశాలు బేఖాతరు
- తొలగించని చెత్త కుప్పలు
- ఎగసిపడుతున్న దట్టమైన పొగ

ఆగిరిపల్లిరోడ్‌లో శ్మశాన వాటిక వద్ద ఎగసిపడుతున్న మంటలు, పొగ

ప్రజాశక్తి-గన్నవరం

ఆగిరిపల్లి రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారిందని 10 గ్రామాల ప్రజలు, స్థానికులు,వాహన దారులు మండిపడుతున్నారు. గన్నవరం కొనాయి చెరువు(మంచినీటి చెరువు) సమీపం లో రహదారిని డంపింగ్ యార్డు గా అధికారులు మార్చారు. స్థానికులు, వాహనదారులు మండిపడుతున్నారు. రోడ్ మొత్తం పొగకమ్ముకుపోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఊపిరితిత్తుల రోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

డంపింగ్ యార్డ్ లోని చెత్తను తగల బెట్టడం కారణంగా వెలువడే పొగ వల్ల ప్రాణాలు గుపెట్లో పెట్టుకొని వాహనాలను నడపవలసి వస్తుందని వాహన దారులు చెప్పారు. పొగని పీల్చడం ద్వారా రోగాల బారిన పడే అవకాశాలు చాలా ఎక్కువగా వున్నాయి అని స్థానికులు వాహన దారులు వాపోతున్నారు. చెత్త కూపాలలో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తు వాహనాల మీదకు ఎగబడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ఇలాంటి చెత్త డంపింగ్ చెయ్యడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాటశాలల నుండి విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లాలంటే ఈ రహదారికి రాగానే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దట్టమైన పొగ కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక అనుకొని సంఘటనలను ఎదుర్కొని గాయాలపాలైనట్లు విద్యార్థులు తెలిపారు. స్కూల్ వాహనం లో రావాలంటే అటు విద్యార్థులు,ఇటు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నిత్యం రద్దీగా వుండే రహదారి ఇలా చెత్త కూపాలతో నిండి పోవడం అందరికీ ఇబ్బందులు కలిగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ పొగ కారణం గా స్థానికులు రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించాలని వాహన దారులు, స్థానికులు కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాలు ఏమైనట్టు : చెత్త కుప్పలను వెంటనే తొలగించి గొల్లనపల్లి ఏరియాలో క్వారీ గోతుల్లో పోయించాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడినట్టు చెప్పారు. ఇది జరిగిన నెలరోజులవుతున్న ఇంతవరకు అధికారులు చెత్తకుప్పలు తీయలేదు. చెత్తకుప్పలకు నిప్పు పెట్టడంతో దాని నుంచి ఎగసిపడుతున్న మంటలకు రహదారిపై వెళుతున్న ప్రయాణికులు హడలిపోత్తిపోతున్నారు. పంచాయతీ అధికారులు చెత్తకుప్పలు తొలగించడానికి టెండర్లు పిలిచారు. ఒక వ్యక్తి తక్కువ టెండర్కు కోడ్ చేసి చివరకు నా వల్ల కాదని చేతులెత్తేశాడు. దీంతో కథ మొదలుకొచ్చింది. ఎమ్మెల్యే చెప్పి నెలలు గడుస్తున్న ఇంతవరకు అధికారులు త్వరితగతిన నిర్ణయం తీసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి త్వరితగతిన చెత్త డంపింగ్ సమస్యకు పరిష్కారం చూపించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

ఎఫెక్ట్ గ్రామాల ప్రజలు : గన్నవరం, బీబీ గూడెం, చిక్కవరం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం, కొత్తగూడెం, కంద్రిక, చింతగుంట, కొండపావులూరు, ముదిరాజ్ పాలెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ఈ రహదారి గుండానే ప్రయాణం చేస్తూ ఉంటారు. వేలాదిమంది ప్రయాణిస్తున్న ఈ రహదారిపై పొగ, మంటలతో ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా

ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఖాళీ పోస్టులు కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నిర్ణయించినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కె విజయ కుమారి తెలిపారు. దరఖాస్తులు ఈనెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు స్వీకరిస్తామని, మరిన్ని వివరాలకు www.krishna.ap.gov.in ను సంప్రదించాలన్నారు.

డ్రైవింగ్‌లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మచిలీపట్నం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తం గా ఎస్టిటి నిరుద్యోగ యువకులకు ఏపిఎస్ఆర్టిసి ద్వారా హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించినట్లు కష్ణా జిల్లా ఎస్టీ వెల్ఫేర్ , సాధికారిత అధికారి ఎం ఫణి ధూర్జటి వక ప్రకటన లో తెలిపారు. ఆర్టీసీలో హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ శిక్షణ తో పాటు క్రేన్,జెసిబి, బుల్డోజర్‌లలో కూడా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ సెంటర్ మచిలీపట్టణంలో ఏర్పాటు చేశామని, ఈ శిక్షణ 32 రోజులు పాటు ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ది. 20.11.2023 సాయంత్రం గం. 5.00 లోపు ధరఖాస్తులను జిల్లా ఎస్టిటి వెల్ఫేర్ మరియు సాధికారిత అధికారి కష్ణాజిల్లా, మచిలీ పట్నం పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9490952125, 7989800366, 9502082159ను సంప్రదించాలన్నారు.

రామచంద్రరావుకు అభినందనల వెల్లువ

అభినందనలు తెలుపుతున్న వల్లభనేని నాని, వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామీణ రైతాంగ కుటుంబానికి చెందిన వ్యక్తిగా రైతులకు మేలు చేసే రాజకీయ పదవులు లభించడం అత్యంత సంతోషకరమైన విషయమని ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని నాని అన్నారు. రాజులపాటి రామచంద్రరావు చెరకు అభివద్ధి మండలి చైర్మన్గా నియమితులైన సందర్భంగా ఆయన శనివారం సి డి సి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్గా ఎన్నో సేవలు రైతులకు అందించారని అదే సంకల్పంతో చెరకు రైతులకు కూడా మరిన్ని సేవలు అందచేయగలరని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఉయ్యూరు 16వ వార్డు కౌన్సిలర్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ల విభాగం రాష్ట్ర కార్యదర్శి జంపాన పూర్ణిమ, ఉయ్యూరు పట్టణ వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షులు ఎస్. కె.అబ్దుల్ కలాం, నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె.ఖలీల్ కలిసి అభినందనలు తెలిపారు. రాజులపాటిని శాలువాతో సత్కరించి పూల బొకేలు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉయ్యూరు 17 వ వార్డు కౌన్సిలర్ రాజులపాటి నాగేంద్ర ప్రసాద్(చిన్ని) , సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్,వైఎస్సార్ సీపీ నాయుకులు జగరోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడదతో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కోతుల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలంలో ఎక్కడ చూసినా అధిక సంఖ్యలో కోతులు వీరవిహారం చేస్తున్నాయి. స్థానిక లాకుల సమీపంలో రాము చేపలు పట్టే సమయంలోఅతని పై 80 కోతులు ఒక్కసారిగా దాడి చేసేందుకు ప్రయత్నించగా ఆ వ్యక్తి కాలువలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. అలాగే ఇళ్లలోకి దొరపడి ఆహార పదార్థాలు దోచుకుపోవడం, పొలాల్లో వరి పంటను ధ్వంసం చేసి రైతుల నష్ట పరుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జాతీయ ఉపాధి హామీ గ్రామసభ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలో మధిరపాడు, బొకినాల, చికినాల, చాగంటిపాడు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రత్యేక గ్రామసభలు గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం కింద రాబోవు ఆర్థిక సంవత్సరం అనగా 2024 -25నకు సంబంధించి ప్రణాళిక తయారు చేయడం కొరకు ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామీణ కుటుంబంలో కోరిన వారికి స్థానికంగానే వందరోజుల పని కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ గ్రామసభలలో 23 పనులు గుర్తించగా 50 లక్షలు రూపాయలు పనులు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో మదిరిపాడు, ఒకినాల, చికినాల, చాగంటిపాడు గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ఏపీఓ టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కవుతరంలో వెనిగండ్ల పర్యటన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము మండలంలోని కవుతరం గ్రామంలో శనివారం పర్యటించారు. కవుతరం ఎస్.టి కాలనీలో ఇళ్ళ.నాగరాజు, మంగమ్మల కుమారుడు యోహాన్ ఇటీవల పాము కాట్టు గురై మరణించడంతో నాగరాజు ,మంగమ్మలను పరామర్శించారు. జై భీమ్ నగర్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ నగర్ ప్రజలు తమ పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన కోరగా చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. క్యాన్సర్ తో మరణించిన కాటుక బాలకష్ణ కుటుంబాన్ని వెనిగండ్ల రాము వరామర్శించారు. బాలకష్ణ పిల్లల చదువు విషయంలో సహాయం చేస్తానని వెనిగండ్ల రాము కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి దేశపతి, మలిపెద్ది సుబ్రమణ్యం చౌదరి, మత్తి నాగన్న, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మల్లంపూడిలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బంటుమిల్లి : గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన బంటుమిల్లి మండలం, మల్లంపూడి సచివాలయ పరిధిలోని నాగన్న చెరువు, లక్ష్మీపురం, నెహ్రూ నగర్, మల్లంపూడి గ్రామాలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఇప్పటివరకు వారు పొందిన ఆయా పథకాల లబ్ధిని వివరించారు. బంటుమిల్లి జెడ్పీటీసీ మలిశెట్టి వెంకటరమణ, ఎంపీపీ వెలివెల చిన్నబాబు, గ్రామ సర్పంచ్ తమ్మినీడ అరుణ కుమారి, బంటుమిల్లి ఏఎంసి వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు పాల్గొన్నారు

సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి జోగి రమేష్

అవినీతి అంతంతోనే దేశ ప్రగతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : దేశం ప్రగతి సాధిం చాలంటే అవినీతి అంతం కావాలని తోట్లవల్లూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుధాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని వల్లూరు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ తోట్లవల్లూరు వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ సుధాకర్ రావు మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా మంచి నడవడిక విద్యార్థి దశ నుంచే విద్యార్థుల అలవర్చుకోవాలని, నిజాయితీపరుల జీవిత చరిత్రలను చదవటం, సమాజం పట్ల నైతిక విలువలు కలిగి జీవించడం విద్యార్థి దశ నుంచి అలవర్చుకుని, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ప్రముఖమైనదై ఉండాలని ఆయన అన్నారు. అవినీతి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచి నడకలు నేర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచగొండితనం మాని, అవినీతి రహిత సమాజాన్ని ఏర్పరిచినప్పుడు దేశం పురోభివద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి, పి.డి.మణి, బ్యాంక్ సిబ్బంది సంపత్, సుధాకర్, నాగబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేతి వత్తిదారులైన స్వర్ణకారులను ఆదుకోవాలని రాష్ట్ర స్వర్ణకార సంఘకార్యదర్శి గడ్డంరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారునికి నెలకు (రూ 3,000)మూడు వేలరూపాయల జీవనభతి కల్పించాలని స్వర్ణకార సంఘ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజు డిమాండ్ చేశారు. స్వర్ణకారులకు సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని అన్నారు. పెరుగుతున్న బంగారం ధర ఓవైపు, రెడీమేడ్ వ్యవస్థ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది స్వర్ణకార చేతివత్తి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని గడ్డం రాజు ఆవేదన వ్యక్తంచేశారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల నిర్ణయం పట్ల ఎపిడబ్ల్యుజెఎఫ్ హర్షం

ప్రజాశక్తి - విజయవాడ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఇచ్చే విధంగా రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం శుభ పరిణామని పేర్కొన్నారు. గత నాలుగున్నరేళ్లుగా అనేక సార్లు జర్నలిస్టుల సమస్యల పరిస్కారం కోసం ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యాన ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. పలుసార్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్‌కుమార్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. దీపావళి పండుగలోపు కార్యరూపం దాల్చి సంక్రాంతి పండుగ కానుకగా జర్నలిస్ట్‌లకు స్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు.

విజయవాడ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 19న విజయవాడ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలో 5కే, 10కే, 21కే విభాగాల్లో జరిగే విజయవాడ మారథాన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులతో కలిసి శనివారం కలక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గో లాంగ్.. గో స్ట్రాంగ్ థీమ్‌తో జరిగే 8వ ఎడిషన్ మారథాన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆరోగ్యకర జీవనశైలికి ఇలాంటి మారథాన్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విజయవాడ రన్నర్స్ సొసైటీ ఫౌండర్ టి.మణిదీపక్, ప్రతినిధులు నాగేశ్వరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎపిసిపిడిసిఎల్ ఎస్ఇ

ప్రజాశక్తి - విజయవాడ : ఏపీ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఎం.సత్యానంద్ శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. సత్యానంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని, డిపార్ట్‌మెంట్‌కు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కషిచేయాలని సూచించారు.

అసోసియేషన్, విఎంసి యూనిట్ నూతన కార్యవర్గాల ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ గవర్నర్‌పేటలోని రెవెన్యూ భవన్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నూతన కార్యవర్గాలకు అభినందలు తెలిపి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏపీ జెఏసి అమరావతి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్ మాట్లాడుతూ వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఐక్యతగా ఉండి సమిష్టిగా పోరాడి సాధించుకోవాలన్న ఐక్య నినాదంతో , మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగ సంఘం పనిచేస్తుందని తెలిపారు. అంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు మాట్లాడారు.

నూతన కార్యవర్గం

మొత్తం 38 మంది కార్యవర్గ సభ్యులతో వివిధ కేడర్లలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రిప్రజెంట్ చేసే విధంగా ఏకగ్రీవ తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యూనిట్ అధ్యక్షులుగా టి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సలీం అహమ్మద్ ఎన్నికయ్యారు. ఎపి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం పక్షాన కోశాధికారి ముద్దాడ రవి తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా నిల్వలు, అమ్మకాలపై నిఘా పెట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : బాణాసంచా నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించి.. అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా నిల్వలు, అమ్మకాలపై పర్యవేక్షణకు శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని పాల్గొన్నారు.

ముగిసిన ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : అక్టోబర్ 16వ తేదీన ప్రారంభమైన ఈవీఎం, వీవీప్యాట్స్ ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. శనివారం కలెక్టర్ డిల్లీరావు..సబ్ కలెక్టర్ అదితిసింగ్, ఎన్నికలు, రెవెన్యూ అధికారులతో కలిసి గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్స్ గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు చెకింగ్ ప్రక్రియ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్

SUR NAME CHANGE

I,Boppana Nishanthi W/o Veeramachaneni Siva Purna Chandra Rao R/o D No 17-8-222, Sri Sai Baba Nilayam, Talla Rosaiah street, Kamaiahthopu center, Kanuru, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh, India. have changed my name from Boppanna Nishanthi to Boppana Nishanthi an vide affidavit dated 27-10-2023 before Notary.

పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణ వాస్తవ్యులు మాగం సరళాదేవి, భర్త వెంకటేశ్వరరావు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ పోయినది. ఖాతా నెంబరు 249.సర్వే నెంబరు 66/1లో 0.52 సెంట్లు కలదు.పెనుమూడి గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా. నందిగామ గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి బైక్ పై వెళ్ళుతుండగా మార్గ మధ్యలో పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ జారి పోయినది. సదరు పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ దొరికిన వారు 9347155989 సెల్ నెం. కు సంప్రదించి జేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

మొదటిపేజీ తరువాయి

ఆందోళనకర స్థితిలో భూగర్భ జలాలు

తోడతాయి. అంతకు మించి లోతున్న బోర్లు నీటిని తోడటానికి సబ్‌మెర్సిబుల్ మోటార్లు ఉపయోగించాల్సి ఉంటుంది.

పమిడిముక్కల, తోట్లవల్లూరు, ఘంటసాల మండలం శ్రీకాకుళంతోపాటు చల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వేసవిలో గృహ అవసరాలకు ఉపయోగించే చాలా బోర్లు నుంచి నీరు రావడం లేదు. విద్యుత్ సరఫరా నిలిచి సబ్ మెర్సిబుల్ మోటార్లు పనిచేయని సమయంలో మాత్రమే పంపుల్లో నీరు బయటకు తోడటానికి వస్తోంది. కృష్ణా నదిలో ఇసుక తవ్వకాలు పెరిగిపోవడం దీనికి సమస్యగా చెబుతున్నారు. దీనికితోడు వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది నీరు మరింత అడుగంటింది. బాపులపాడు మండలంలో మామిడి, పామాయిల్ తోటలు ఎక్కువగా సాగవుతున్నాయి. గతంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సంవత్సరాల్లో వేసవిలో పంటలకు బోరునీరు అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. పలు మండలాల్లో తాగునీటి సమస్యలు తలెత్తాయి. ఈనేపథ్యంలో నవంబర్‌లోనూ వర్షపాతం నమోదు కాకుంటే రాబోయే రోజుల్లో ఆయా మండలాల్లో సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉంది.

ప్రమాదవశాత్తూ ఎన్‌టిటిపిఎస్‌లో కాంట్రాక్టు కార్మికుడు మృతి

మరో రూ.17 లక్షలు డెత్ బెనిఫిట్స్ ఇతరాలుగా అందజేస్తామని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం వారి అర్హత ఆధారంగా ఇస్తామని, భద్రతా లోపాలను సరిచేస్తామని ఎన్‌టిటిపిఎస్ ఒఅండ్‌ఎం సిఇ పి.గౌతమ్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఎం.మహేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు వాసుదేవన్, నాగరాజు, టిఎన్‌టియుసి నాయకులు స్వతంత్ర కుమార్, బాబి, టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయన చిట్టిబాబు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ చనుమోలు నారాయణ, కౌన్సిలర్ కరిమికొండ శ్రీ లక్ష్మీ, మైల సైదులు, కూచిపూడి దిలీప్ కుమార్, రావి ఫణి స్వతంత్ర కుమార్, కొత్తపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల వరుస ప్రమాదాల్లో కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నా, భద్రతా వైఫల్యం, సేఫ్టీ కమిటీలో చర్చించినా యాజమాన్యం పట్టించుకోకపోవడంలేదు. శౌరిబాబు లొకేషన్ కాకపోయినా ఆయనతో వేరో పని చేయించడం అధికారుల తప్పు. ప్రమాదం జరిగిన వెంటనే ఎన్టీటీపిఎస్ హాస్పిటల్‌కు తోటి కార్మికులు తీసుకెళ్లినా ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల మరణించాడు. బోర్డు హాస్పిటల్‌లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండడంలేదు. ప్రమాదం జరగటానికి ప్రధాన కారణం సరిగా పనిచేయని వాకీటాకీ కారణంగా చెబుతున్నారు. రైల్ ట్రాక్ కూడా డౌన్లో ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్త స్లీపర్లు వేయాల్సిన అవసరం ఉందుంటున్నారు. 20 ఏళ్లుగా ట్రాక్ మెయింటైన్స్ సరిగా లేదు. ఈవిషయమై రాత పూర్వకంగా యాజమాన్యం దష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అనేకసార్లు వ్యాగన్లు డిస్ లొకేట్ అవుతున్నా పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా యాజమాన్యం సేఫ్టీ ఆడిట్ నిర్వహించి రక్షణ చర్యలు తీసుకోవాలి. రైల్వే ట్రాక్‌ను పునఃనిర్మించాలి. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. ఈపనిలో నైపుణ్యం కలిగిన పర్మినెంట్ కార్మికులతోనే పనిచేయించాలి. పనిచేసే వాకీటాకీలు ఏర్పాటు చేయాలి. వీటీపీఎస్ బోర్డు హాస్పిటల్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం చేయాలి. 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచాలి. హాస్పిటల్‌లో మార్చురీ రూమ్, ఏసీ బాక్సులు ఏర్పాటు చేయాలి. కాంట్రాక్టు వర్కర్లకు డెత్ రిలీఫ్ ఫండ్ (డిఆర్‌ఎఫ్) ఏర్పాటు చేయాలి.

టిడిపి రాస్తారోకో

నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా మాజీ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. దళిత యువకుడిని అధికారపార్టీ యువకులు కిడ్నాప్ చేసి, అమానుషంగా దాడి చేసినా పోలీసులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దళితులై ఉండి కూడా నిందితులపై సాధారణ కేసులు నమోదు చేస్తే, చూస్తూ ఊరుకొని నిందితులకు రక్షణ కల్పించటం సిగ్గుచేటన్నారు. బాధితుడు శ్యాంకుమార్‌కు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి, రూ.10 లక్షల నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. టిడిపి రాస్తారోకోతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు మాట్లాడుతూ ఇప్పటికే ఆరుగురినిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని, కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఆసుపత్రిలో బాధితుడిని కంచికచర్ల ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు పూర్ణ, వజ్రయ్య తదితరులు పరామర్శించారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేత పిన్నమనేని రంగారావు మృతి

ఉద్యమాలకు మద్దతుగా నిలిచారు. ఉయ్యూరు హైస్కూల్‌లో గ్రేడ్-1 తెలుగు పండిట్‌గా రిటైరైన ఆయన గుడివాడ సమీపంలోని రుద్రపాకలో మొట్టమొదటగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తన 18 ఏటలోనే ఉద్యోగంలో చేరిన ఆయన పూర్తికాలం సర్వీసులో ఉన్నారు. పిన్నమనేని రంగారావు అంత్యక్రియలు ఆదివారం ఉదయం 11 గంటలకు కృష్ణలంక స్వర్గపురిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

సంతాపం

రంగారావు మృతికి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. తుదిశ్వాస వరకూ అభ్యుదయ భావాలతో జీవించి సమాజ అభ్యున్నతికి, ఉపాధ్యాయ ఉద్యమ వ్యాప్తికి శ్రమించారని కొనియాడారు.

NIMRA COLLEGE OF PHARMACY

(Accredited with NAAC - A Grade and ISO 9001: 2015 Certified Institute)
(Minority Institution and Approved by PCI & Affiliated to JNTUK)
Nimra Nagar, Jupudi, Ibrahimpatnam, Vijayawada, NTR Dist-521456.
Ph: 0866-2881854, 2881910, Fax: 2881852, Visit Us :www.nimracp.in

ADMISSION NOTIFICATION – 2023-24 FOR MANAGEMENT QUOTA UNDER "B" CATEGORY SEATS in B.PHARM/PHARM-D/M.PHARM/PHARM-D (PB)

B.Pharmacy- 30, Pharm-D - 09, Pharm-D (PB) - 03.
M.Pharmacy- (Pharmaceutics) - 05 and **M.Pharmacy (Pharmaceutical Analyses) - 05**

Applications for Admission into **I Year B.Pharmacy/Pharm-D** under Management Quota can obtain from College Office/ website (**www.nimracp.in**) and submit the Filled in Applications to the undersigned along with Cash/ DD for **Rs.200**/- in favor of **NIMRA EDUCATIONAL SOCIETY** towards Cost of Application cum Registration on or before **18-11-2023**. **First Merit List**: **20-11-2023** at **11.00 am**. Selected Candidates should pay the Tuition/ Special fees on or before **21-11-2023** at the College Office.

ADMISSION NOTIFICATION- 2023-2024 UNDER CONVENOR QUOTA/ MANAGEMENT QUOTA in M.PHARM/ PHARM-D (PB)

The Eligible Candidates are requested to attend Spot Admission Counseling at College for Convener Quota for Leftover / Vacant Seats and Management Quota for Admission into **I Year M.Pharmacy- Pharmaceutical Analyses/ Pharmaceutics / Pharma-D (PB) for** the Academic Year 2023-24 on **07-11-2023** at **11.00 am. First Merit List**: **07-11-2023** at **11.30 am**. Selected Candidates should pay the Annual Tuition Fees on or before **08-11-2023** at College office.

Note: Eligibility Criteria for Admission into B.Pharmacy/ M.Pharmacy/ Pharm-D/ Pharm-D (PB) as per the Guidelines of APSCHE/ Govt. of AP /JNTUK./PCI.

Annual Tuition Fees: As Per Govt. of AP, G.O.Ms.No.40, Higher Education (RM) Dept. Dt. 4-8-23 (G.616, Dt. 5-8-23) Rs. 1,14,000/- for B. Pharmacy /Pharm-D, Rs.80,000 for Pharm-D (PB) and Rs.60,000 for M. Pharmacy.

Place: Vijayawada,
Date: 04-11-2023

Sd/-
DIRECTOR- Admissions 2023-24

ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ XIth అదనపు కృష్ణ జిల్లా కోర్టులో,

OS 19/2021

Between:-
Smt.Masimukku Venkata Sirisha
& another ...plaintiff
And
Masimukku Eswara Rao & others
...Defendants

To
R6. Konanki Karuna W/o Srinivasa Rao,
Hindu, aged about 40 years,
Private Employer, R/o D.No.9/92,
Gowrisankarapuram, Gudivada,
Krishna District.

పై నెంబరు దావాలో 6వ ప్రతివాది అయిన మీకు దావా సమన్లు అమలు నిమిత్తం పై కోర్టు వారు ది.29-11-2023 తేదీకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30కు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది:29-11-2023

కె.వి.రామకృష్ణ రెడ్డి,
అడ్వకేట్, గుడివాడ,
సెల్ నెం.9490881180

ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ XIth అదనపు కృష్ణ జిల్లా కోర్టులో,

I.A No.1279/2022 in OS 19/2021

Between:-
Smt.Masimukku Venkata Sirisha
& another ...Petitioners
And
Masimukku Eswara Rao & others
...Respondents

To
R6. Konanki Karuna W/o Srinivasa Rao,
Hindu, aged about 40 years,
Private Employer, R/o D.No.9/92,
Gowrisankarapuram, Gudivada,
Krishna District.

పై నెంబరు దావాలో 6వ ప్రతివాది అయిన మీకు దావా సమన్లు అమలు నిమిత్తం పై కోర్టు వారు ది.29-11-2023 తేదీకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30కు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది:29-11-2023

కె.వి.రామకృష్ణ రెడ్డి,
అడ్వకేట్, గుడివాడ,
సెల్ నెం.9490881180

ప్రజారక్షణభేరి గోడపత్రికల ఆవిష్కరణ

గన్నవరంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వై.నరసింహారావు, తదితరులు

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 15వ తేదిన విజయవాడలో జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్ల లను శనివారం గన్నవరంలో సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు చెబుతూ... వైసీపీ ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నా యన్నారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తు న్నారని, నిరసనను కూడా తెలియజేయడానికి వీలు లేకుండా నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు, బైండోవర్ కేసులు బనాయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణస్వామి, మీరాకాంత్, అజ్మీర వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మర్రాపు పోలి నాయుడు డిమాండ్ చేశారు. శనివారం కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ బస్టాండ్ పాయింట్, పెదకళ్లేపల్లి ఆటో స్టాండ్, చల్లపల్లి టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మికులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు మండల అధ్యక్షుడు మహమ్మద్ కరీముల్లా సిఐటియు మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, మోపిదేవి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. తొలుతగా ప్రజా రక్షణ బేరి కరపత్రాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అంతమొందించుటకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ బేరి యాత్ర చేపట్టిందని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రాజేష్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి. శర్మ, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. జయ రావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు టి చంద్రపాల్ , పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎండి యూనస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవంబర్ 15వ తేదీ చలో విజయవాడ ప్రజా రక్షణ భేరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా ఆటో అండ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పోలి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం నాగాయలంక భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షులు బి సోమేశ్వరరావు, దామోదర్ రావు, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

మచిలీపట్నంరూరల్లో...

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ఉల్లాసంగా అంతర్రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక వియస్ సెయింట్ జాన్స్ మాధ్యమి కోన్నత పాఠశాలలో జరుగుతున్న సాహిత్య మరియు సాంస్కృతిక పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. ఇప్పటివరకు జరిగిన పోటీలలో హిందీ జూనియర్స్ వ్యాస రచనలో మౌంట్ పోర్టు స్కూల్, నాగపూర్ ప్రథమ, సెయింట్ మార్క్స్ , హైదరాబాద్ ద్వితీయ స్థానం, మౌంట్ పోర్టు స్కూల్ బాలాపూర్ తతీయ స్థానం సాధించాయి. అలాగే వ్యాస రచనలో తెలుగు లిటిల్ఫ్లవర్ స్కూల్ ఉప్పల్ ప్రథమ , సెయింట్ గాబ్రియేల్ కాజీపేట ద్వితీయ , మౌంట్ పోర్టు స్కూల్ , కాజీపేట తతీయ స్థానం సాధించగా క్విజ్ జూనియర్స్ తెలుగు సెయింట్ అల్ఫోన్సస్ స్కూల్ నల్గొండ ప్రథమ , సెయింట్ జోసెఫ్ స్కూల్ కొత్తగూడెం ద్వితీయ , సెయింట్ థామస్ స్కూల్ నూజివీడు తతీయ స్థానాల్లో నిలిచాయి. అలాగే సీనియర్స్ తెలుగు వక్తత్వం లిటిల్ఫ్లవర్ హైస్కూలు అబిడ్స్ ప్రథమ, సెయింట్ మాథ్యూస్ ద్వితీయ, మౌంట్ పోర్టు స్కూల్ , నల్గొండ తతీయ స్థానాలలో నిలువగా, హిందీ వక్తత్వం సీనియర్స్ మౌంట్ పోర్టు స్కూల్ నాగపూర్ ప్రథమ , ఆల్ సెయింట్స్ హైస్కూలు హైదరాబాద్ ద్వితీయ , మౌంట్ పోర్టు స్కూల్ బాలాపూర్ తతీయ స్థానాలలో నిలిచాయి. శనివారం రసవత్తరంగా జరిగిన గ్రూపు డాన్స్ లో మొత్తం 22 గ్రూపులు పాల్గొని వారి వారి ప్రతిభను సాటుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : బాధిత కుటుంబాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు భరోసా ఇచ్చారు. బాపులపాడు మండలం ఇందిరానగర్ కు చెందిన ఆశా వర్కర్ కాలి నిర్మల ఇటీవల అనారోగ్యంతో మతి చెందింది. విషయం తెలుసుకున్న గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు మతురాలి కుటుంబా నికి ఆర్థిక సాయం అందించమని స్థానిక నాయకులకు తెలిపారు. శనివారం ఉదయం మండల అధ్యక్షుడు దయ్యాల నాగేశ్వరరావు, వ్యాపారవేత్త నూలు నరసింహారావు మతురాలి కుటుంబాన్ని పరామర్శించి వెంకట్రావు పంపించిన 20,000 వేల ఆర్థిక సాయంని కుటుంబ సభ్యులకు అందజేశారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అవనిగడ్డ: దేశవ్యాప్తంగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్లో అవనిగడ్డ శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ లో 29 మంది, ఫిజిక్స్లో 30 కెమిస్ట్రీలో 33, మొత్తం 92 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు క్వాలిఫై అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థు లను ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం మురళీకృష్ణ, ఆర్ ఐ రాజేష్ బాబు, డీన్ సుధాకర, ఇంచార్జ్ శివాజీ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్జంక్షన్ :** స్థానిక హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్ లో విజయ ఢంకా మోగించారు. జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్ ఇటీవల కాలంలో నిర్వహించిన క్యాట్ లెవల్ -1 ఎగ్జామ్స్ లో హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల నుండి మ్యాట్ కి 26 మంది, ఫ్యాట్ కి 30 మంది, చాట్ కి 32 మంది, విద్యార్థులు ర్యాంకులు సాధించి క్యాట్ లెవెల్-2 ఎగ్జామ్ కి ఎంపికయ్యారు. సి బ్యాచ్ విభాగం నుండి ఎక్కువ మంది విద్యార్థులు లెవెల్-2కి అర్హత సాధించడం గర్వించదగ్గ విషయమని, విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.రాజేష్ అన్నారు. శనివారం ఎంపికయ్యిన విద్యార్థులను ఆయన అభినందించారు.

క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని మహాత్మా గాంధీ జడ్పీ హై స్కూల్ లోని విద్యార్థులకు రూ.15 వేల విలువ గల క్రీడా దుస్తులను దివంగత దోనేపూడి హేమ కష్ణ ప్రసాద్ జ్ఞాపకార్థం వారి తండ్రి దోనేపూడి వీర రాఘవేంద్రరావు ఆర్థిక సహకారంలో హేమ కష్ణ ప్రసాద్ సోదరుడు రామకష్ణ చౌదరి, వారి బావ సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్ శనివారం అంద జేశారు. ఘంటశాల మార్కెట్ యార్డు ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, ఘంటశాల పిఎసిఎస్ అధ్యక్షులు వేమూరి రత్నశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీరం గవల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మచిలీపట్నం పోర్ట్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం పోర్టును విజయవాడ జోన్ రైల్వే మేనేజర్ నరేంద్ర , ఏ పాటిల్ ఐ ఆర్ టి ఎస్ (డి ఆర్ ఎం,బి జెడ్ ఏ) పోర్టుకు శనివారం పరిశీలించారు. రైల్వే అనుసంధానం, వాటి పనులను పేర్ని కష్ణమూర్తి దగ్గరుండి వివరించారు. పోర్టు పనులు సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్లను సందర్శించిన రైల్వే మేనెజర్ 5 నెలల్లో చాలా ఫాస్ట్గా పనులు చేశారని స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని), అలాగే మెగా ఇంజనీరింగ్ సంస్థను అభినందిం చారు. వీరితో పాటు నోబుల్ థామస్, మేఘా జీ ఎం తులసీ దాస్, డి.యమ్.కె.నాయుడు(డి ఏం) ఎలక్ట్రికల్, సూర్యచంద్ర సివిల్ ఇంజనీర్ (రైట్స్.లిమిటెడ్) షేక్ హాషిమ్ సీనియర్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న డిఆర్ఎం

పద్య కవి వెంకటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రసిద్ధ పద్య కవి తేజ మూర్తుల వెంకటేశ్వరరావుని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు ఘనంగా సత్కరించారు. శనివారం అవనిగడ్డలోని బుద్ధ ప్రసాద్ ఇంటికి విచ్చేసిన ఆయనను సాధారణంగా ఆహ్వానించి పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి కీర్తిశేషులు మండల వెంకటకష్ణారావు జీవిత చరిత్ర పద్య కావ్యంగా రచించిన ఇంద్రధనస్సు పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ దంపతులు, ప్రముఖ కవి గుడిసేవ విష్ణు ప్రసాద్ లు పాల్గొన్నారు.

ఓట్ల నమోదును వినియోగించుకోండి

ప్రజాశక్తి-ఘంటసాల : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి, అవనిగడ్డ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి వి.పార్వతి తెలిపారు. శనివారం సాయంత్రం ఘంటసాల జడ్పీ పాఠశాలలో ఐదు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్వతీ మాట్లాడుతూ ఫారం - 6 ఫారం - 7, ఫారం 8 ఆయా పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, సవరణల ప్రక్రియలకు పోలింగ్ కేంద్రాల్లో అర్జీలను అందించాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.రామానాయక్ మాట్లాడుతూ ఆదివారం కూడా కొత్త ఓటర్ నమోదుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు వీర్ల నాగేశ్వరరావు, జి.స్నేహ, ఏ.శివ వెంకటరమణ, పి.అనిత కుమారి, ఎల్.నాగ పద్మరావు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు సంబంధిత పోలింగ్ బూత్ ల వద్ద రెండురోజుల పాటు బూత్ లెవల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసినట్లు ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటే శ్వరరావు తెలిపారు. ఉయ్యూరు పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ బూత్లను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పట్టణంలో 37 పోలింగ్ బూత్లలో శని, ఆదివారాల్లో బిఎల్ ఓ లు పనిచేస్తున్నారని, జాబితాలో తప్పొప్పులతో పాటు 2024 జనవరి 1 నాటికి 18 సం వత్సరాల వయస్సుదాటిన యువతీ, యువకులు ఓటర్లుగా చేరవచ్చన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఓటు కోసం ఫామ్ 6 ద్వారా అప్లికేషన్లు నమోదు చేసుకోవాలని గుడ్లవల్లేరు మండల తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు నమోదు కోసం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. మండలంలో మొత్తం 40 వేల 253 ఓట్లు, 57 పోలింగ్ స్టేషన్ ఉన్నాయని తెలిపారు. ఈనెల 5వ తేదీ ప్రత్యేక ఓట్ల నమోదు జరుగుతుందని అర్హత ఉన్నవారు తప్పక నమోదు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 9వ తేదీ వరకు ఓట్లు నమోదు ప్రక్రియ అలాగే ఊరు అడ్రస్ మార్పు, పేరు మార్పు, పేరులో తప్పులు ఉన్నట్లయితే వాటిని కూడా స్వీకరిస్తామని తెలిపారు. పూర్తి ఓట్ల పబ్లికేషన్ జనవరి 5వ తేదీన ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి :టీడీపీ

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్: తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించాలని టీడీపీ నాయకులు అన్నారు. బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలోని 200,201బూత్లలో శనివారం నిర్వహించిన ముసాయిదా జాబితా పరిశీలన బీఎల్వ రాంప్రసాద్, వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాలో కూడా తప్పులున్నాయని మరణించిన వారిపేర్లు తీయలేదని టిడిపి నాయకులు ఆరోపించారు. నూతనంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు అనేవి ప్రత్యేకంగా కనబడటం లేదని పేర్లు కూడా తప్పులతో కూడుకుని ఉన్నాయన్నారు. మరణించినవారి పేర్లలో డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన 5 పేర్లు మాత్రమే తొలగించి మిగిలినవి అలాగే ఉంచారని, నూతనంగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న 61మందిలో 50 పేర్లు మాత్రమే జాబితాలో కనబడ్డాయని వారు తెలిపారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును పరిశీలన చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీఎల కాకుమాను వెంకటేశ్వరరావు, గోపి, కొసరాజు వెంకటగంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

మసకబారుతున్న విఎంసి కౌన్సిల్ వైభవం

వీక్షణం

ఈ రోజు కౌన్సిల్ నిర్వహణ తీరుకు...ఆనాటి కౌన్సిల్ నిర్వహణ తీరును బేరీజు వేసుకొని ఒకసారి మననం చేసుకుంటే నక్కకు.. నాగలోకానికి అన్న చందంగా తయారయింది. ఆనాటి కమ్యూనిస్టుల పాలనలో, ఆ తర్వాత వచ్చిన ఆయా పార్టీల కాలంలోని కౌన్సిల్ నిర్వహణ తీరును...ఈనాటి కౌన్సిల్ వ్యవహారశైలిని చూసి నగర ప్రజలు, పుర ప్రముఖులు అవాక్కవక తప్పడం లేదు. కౌన్సిల్ నిర్వహణ, అజెండాలోకి ప్రతిపాదనలు తీసుకొచ్చే విధానం, వాటిపై కౌన్సిల్‌లో సభ్యుల చర్చ, అటు అధికారపక్షం, ఇటు విపక్షాల సహృద్భావ వాతావరణం, చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపించడం, అవి ఎంతవరకు పరిష్కారమయ్యాయి ఒకవేళ కాకపోతే ఎంత ఎందుకు కాలేదు అనే పరిశీలన, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో స్థానిక అధికారులు అందుబాటులో ఉంటూ విచారిస్తూ ఉండటం, ప్రజాస్వామ్యయుత వాతావరణంలో కౌన్సిల్ నిర్వహణ, అజెండాపై కౌన్సిల్‌లో చర్చకు సభ్యులకు సమ ప్రాధాన్యతనివ్వడం, ఒక వేళ సభ్యుల మధ్య కౌన్సిల్ పక్కదారి పట్టేక్రమంలో అధ్యక్ష స్థానంలో ఉన్న ఆనాటి మేయర్ టి వెంకటేశ్వరరావు/ ఐతారాములు ఆతరువాత కాలం నాటి మేయర్లు సరైన డైరెక్షన్ ఇస్తూ కౌన్సిల్‌ను నిర్వహించిన ఘనమైన చరిత్ర, వారసత్వం మనకు ఉండేది. ఒక్క ముక్కలో చెప్పాలంటే ప్రజాసమస్యలపై రాజకీయాలకతీతంగా సమగ్రమైన చర్చ జరిగేది. హుందాతనంగా కౌన్సిల్‌ను నిర్వహించడంలో అన్ని రకాలుగా టి వెంకటేశ్వరరావు ఒక లెజెండరీగా వ్యవహరించే వారని ఆనాటి పలువురు సీనియర్ సభ్యులు ఈ నాటికీ చెప్తూ ఉంటారు. మేయర్ ఇన్ కౌన్సిల్‌లో ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా టి వెంకటేశ్వరరావు వ్యవహరించిన కాలంలో 43,44 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు సక్రమించిన నిధులు, విధుల రాబట్టడంలో అలుపెరగకుండా, రాజీలేని రీతిలో, చివరకు ఆమరణ నిరాహార దీక్షకైనా వెనుకాడకుండా టి వెంకటేశ్వరరావు, ఆనాటి పాలకవర్గం నగరాభివృద్ధికి చేసిన త్యాగం, వారి కృషి ఈనాటికీ కూడా నగర వాసులు చెప్పుకుంటూనే ఉంటారు. గత నెల 31న జరిగిన కౌన్సిల్ సమావేశంలో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామిపై అధికార వైసిపి సీనియర్ సభ్యులు బుల్లా విజయ్‌కుమార్ పూనుకున్న దాడియత్నాన్ని పలువురు సభ్యులు అడ్డుకొని నిలువరించాల్సి వచ్చింది. అంతేగాక అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా కూడా టిడిపి ఫ్లోర్‌లీడర్‌నే టార్గెట్ చేసుకొని దాడిచేయబోయాడు. ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణులు విపక్ష సభ్యులను తమ ఇష్టారీతిన తిట్టినా, విమర్శలు చేసినా అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ ప్రేక్షక పాత్ర పట్ల, ఆమె వైఖరిని పలువురు విపక్ష సభ్యులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఎంతో చరిత్ర కల్గిన, విలువైన చారిత్రక నిర్మాణం అయిన గాంధీహిల్‌ను సైతం పిపిపి పద్ధతిలో ప్రయివేటు వారికి అప్పగించడానికి ఆఫీసు వారు పెట్టిన ప్రతిపాదనపై కనీసమైన చర్చకు తావివ్వకుండానే, ఈ అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన టిడిపి, సిపిఎం సభ్యులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ మందబలంతో అడుగడుగునా వారిని మాట్లాడనీయకుండా అడ్డుకున్న వైనం గత నెల చివరిన జరిగిన కౌన్సిల్ సమావేశం తార్కాణంగా నిలుస్తుది. నగరాభివృద్ధి, నిధులు, ఉద్యోగ, కార్మికుల సమస్యలు, పంపిణీ చేయాల్సిన టిడ్కో, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాలు, పన్నుల భారాలు తదితర అనేక విలువైన అంశాలకు ఎటువంటి చర్చకు అవకాశం ఇవ్వకుండా... ప్లాన్ ప్రకారం ముందస్తుగా అనుకున్న విధంగా అజెండా మొత్తాన్ని చాపచుట్టినట్లుగా గత కౌన్సిల్‌ను ముగించిన వైనంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయని చెప్పక తప్పదు. ఇదే రీతిలో గత రెండున్నర సంవత్సరాల్లో జరిగిన పలు కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాసమస్యలు, నగరాభివృద్ధిని, నిధులు తదితర అంశాలకు ఏ విధమైన చర్చకు విపక్షాలకు అవకాశం కల్పించని పరిస్థితి తెలిసిందే. అత్యవసర అంశాల (88కె) కింద ముఖ్యమైన అంశాలు కాకపోయినా, ప్రాధాన్యత లేని అంశాలను సైతం తీసుకొచ్చి కనీసంగా తీర్మానాల కాపీలను సైతం ఇవ్వకుండానే గుట్టుచప్పుడు కాకుండా ఆమోదించేసుకుంటున్న కౌన్సిల్ నిర్వహణ తీరును నగర వాసులు తీవ్రంగా తప్పుపడుతున్నారని చెప్పక తప్పదు.

- రాజు

నోవాటెల్‌లో ఘనంగా క్రిస్మస్ కేక్ మిక్సింగ్ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని నోవాటెల్ హోటల్‌లో పండుగ సందడి ప్రారంభమైంది. రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా హోటల్‌లో కేక్ మిక్సింగ్ వేడుకలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండుగల సందర్భంగా స్వీట్లు పంచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే స్వీట్లు, కేకులు స్వయంగా తయారు చేసేందుకుగానూ వివిధ రకాలైన డ్రై ఫ్రూట్స్‌తో కేక్ పిండితో కలిపి స్వీట్లు, కేకులు తయారుచేస్తారు. ఈ కార్యక్రమంలో నగర వాసులతో పాటు స్థానిక ఎన్‌జివో, కేర్ అండ్ షేర్ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన చిన్నారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోవాటెల్ విజయవాడ వరుణ్ జనరల్ మేనేజర్ సుదర్శన్ మోటుపల్లి మాట్లాడుతూ కేక్ మిక్సింగ్ వేడుకలు సెలవు దినాలనోక్ల ఆనందాన్ని, ఐకమత్యాన్ని నింపే ఒక ఆహ్లాదరకమైన సంరపదాయమని అటువంటి వేడుక తమ హోటల్‌లో నిర్వహిస్తున్నామని అన్నారు. క్రిస్మస్ వేడుకలను గత ఐదేళు ్గా తమ హోటల్‌లో నిర్వహిస్తున్నామని వివిధ పండుగలు సంప్రదాయాలను నగర వాసులకు తెలియచేడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

ఎంపికైన గాయత్రితో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో గాయత్రి ఎంపిక

ప్రజాశక్తి - వత్సవాయి : 67వ స్కూల్ గేమ్స్‌లో అండర్ 14 ఇయర్స్ విభాగంలో వత్స వాయి విద్యార్థిని రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలో ఎంపికైనట్లు పిడి మార్కపుడి బాబూరావు తెలిపారు. మాట్లాడుతూ గుడివాడలోని శ్రీ శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్‌లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్‌లో అందరు 14 ఇయర్స్ విభాగంలో వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గత నెల 27న జరిగిన కోకో పోటీల్లో సిహెచ్.గాయత్రి ఆల్ రౌండ్ ప్రతిభకు కనపరిచి కోకో పోటీల్లో గెలుపొందింది. ఉమ్మడి కష్ణా జిల్లా తరఫున గాయత్రి ఎంపికైనట్లు తెలిపారు.

దళిత యువకుడిపై దాడిచేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - విజయవాడ : కంచికచర్లలో దళిత యువకుడు కాంద్రు శ్యామ్‌ను ప్రకాశం జిల్లాకు చెందిన కొంత మంది యువకులు కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసి కొట్టడంతో ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంద్రు శ్యామ్‌ను సిపిఎం ఎన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కోట కళ్యాణ్, ఎన్‌టిఆర్ జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్ శని వారం పరామర్శిం చారు. జరిగిన ఘటనపై వారు అడిగి తెలుసు కున్నారు. ఈ సంద ర్భంగా కళ్యాణ్, క్రాంతి కుమార్ మాట్లా డుతూ శ్యామ్‌ను చిత్ర హింసలకు గురి చేసి, కొట్టిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ తల్లి నిర్మల , భరత్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ను పరామర్శిస్తున్న కళ్యాణ్, క్రాంతికుమార్

ఉత్సాహంగా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో జరుగుతున్న ఆలిండియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. నగరంలోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం, గురునానక్‌నగర్‌లోని సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమి నందు పోటీలు జరుగుతున్నాయి. అండర్ -15, అండర్ -17 బాల, బాలికల విభాగంలో పోటీలు జరుగుతున్నాయి. శనివారం నాటితో క్వాలిఫైయింగ్ రౌండ్ పోటీలు ముగిశాయి. ఆదివారం నుండి మెయిన్‌డ్రా మ్యాచ్‌లు జరుగనున్నాయి. పోటీల విజేతల వివరాలను నిర్వాహకులు తెలియచేశారు. **అండర్ -15 :** బాలుర విభాగంలో హర్షద్ షాదిష్ (కర్ణాటక) 15-10, 15-14 పాయింట్లతో యాష్ దంబేరే (మహారాష్ట్ర)పై, శ్యామ్ బిండిగల్ (కర్ణాటక) 15-12, 15-12 పాయింట్లతో స్వరాజ్ బామరే (మహారాష్ట్ర)పై, సందీప్ ఛాచర్ (రాజస్తాన్) 15-10, 15-11 పాయింట్లతో కార్తిక్ ఠాకూర్ (హిమాచల్ ప్రదేశ్)పై విజయం సాధించారు. అన్షుమన్ చౌదరి (రాజస్తాన్) 16-14 , 15-11 పాయింట్లతో పార్థ పూరి (గుజరాత్)పై, ఆర్. గౌరవ్ (కర్ణాటక), 15-9, 21-20 పాయింట్లతో ఉమేష్ దువ్వూరుపై , శివ చరణ్‌ఖ గణేశన్ (తమిళనాడు) 15-11, 15-8 పాయింట్లతో రోహన్ పబ్బిశెట్టి (తెలంగాణ)పై విజయం సాధించారు. బాలికల విభాగంలో భూమికానందన్ (తమిళనాడు) 16-14, 15-12 పాయింట్లతో ఆశి దాస్ (కర్ణాటక)పై, దేవాన్షి దలాల్ (హర్యానా) 15-12, 15-7 పాయింట్లతో కలందిక అరుణ్‌ఖ కుమార్ (కర్ణాటక)పై విజయం సాధించారు. డి.లక్ష్య (తమిళనాడు) 15-4, 15-4 పాయింట్లతో తేజస్వి అనిల్ (కేరళ)పై , హరిణి రాజా (తమిళనాడు) 15-6, 15-2 పాయింట్లతో ఆశా శ్రీ దండు పై విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో తనిష్ రెడ్డి బుడిద - తన్మయి నిహాల్‌ల (తెలంగాణ)జోడి 15-8, 8-15, 15-13 పాయింట్లతో అర్హమ్ - ఆర్పిత్ వ్యాస్ (మహారాష్ట్ర)పై, ఎస్.రచన - పరీక్షిత్ ప్రసాద్ (కర్ణాటక) జోడి 15-8, 15-11 పాయింట్లతో సాయి అంకమ్ రెడ్డి - బీమన్ తస్వి ల పై విజయం సాధించారు. **అండర్ -17 :** బాలుర వతిభాగంలో కిరణ్ నాగూచి (కేరళ) 15-12, 8-15, 15-12 పాయింట్లతో శౌర్య అగర్వాల్ (ఉత్తరాఖండ్)పై, ప్రణీత్ శోమని (మధ్యప్రదేశ్) 15-3,15-8 పాయింట్లతో ఇషాన్ శల్వి (మహారాష్ట్ర)పై విజయం సాధించారు. బాలికల విభాగంలో జస్విత దంగటి (మహారాష్ట్ర) 12-15, 15-11, 15-11 పాయింట్లతో దీపక్ రాజ్ అతిథి (కర్ణాటక)పై, అనుష్క గోలాష్ (డిల్లీ) 16-14, 15-9 పాయింట్లతో నవ్య గోయంక (హర్యానా)పై విజయం సాధించారు.

రైతు కూలీ సంఘం సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కొత్తపల్లి రవిబాబు, తదితరులు

రైతు కూలీ సంఘం సావనీర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : అటవీ సంరక్షణ (సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ రైతు కూలీ సంఘం (ఆంప్ర) ఆధ్వర్యాన శనివారం 'అఖిలభారత ఆదివాసీ సదస్సు- 2023 సావనీర్‌ను ఆవిష్కరించారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 'ప్రజాసాహితి' ప్రధాన సంపాదకులు కొత్తపల్లి రవిబాబు ఈ సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ గిరి పుత్రులను, భూమి పుత్రులను ప్రభుత్వాలు ఆది నుండి దగా చేస్తున్నాయని విమర్శించారు. తమపై సాగుతున్న దోపిడీ,అణచివేతలకు వ్యతిరేకంగా ఆదివాసులు, రైతాంగం, ఇతర పీడిత ప్రజానీకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసుల సంస్కృతి, జీవన విధానాన్ని గుర్తించి, గౌరవించి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రిటైర్డు వ్యవసాయ శాస్త్రవేత్త ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధనలన్నీ రైతులు, కూలీల సమస్యలతో సంబంధం లేకుండా సాగుతుండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జొన్నలగడ్డ రామారావు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, రాష్ట్ర నాయకులు దంతులూరి వర్మ, ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లా రామిరెడ్డి, కొండ మొదలు సర్పంచి వేట్ల విజయ, జన సాహితీ నాయకులు దివి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అత్యాధునిక చికిత్సలతో గుండె రోగి జీవన ప్రమాణాల పెంపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే 'హార్టు ఫెయిల్యూర్' రోగుల జీవన ప్రమాణ స్థాయిని పెంచవచ్చని ఆస్టర్ రమేష్ హాస్పటల్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఉదయం హార్టు ఫెయిల్యూర్ అనే అంశంపై అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె తన సామర్థ్యానికి తగిన విధంగా రక్తాన్ని పంపింగ్ చేయలేని స్థితినే హార్ట్ ఫెయిల్యూర్ అంటారన్నారు. అక్టోబరు 27, 28 తేదీల్లో ఇండియన్ సొసైటీ ఫర్ హార్ట్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఆధ్వర్యంలో చెన్నయ్‌లో 'హార్ట్ ఫెయిల్యూర్ వ్యాధి, ఆధునిక వైద్య విధానాలు, ప్రాణాపాయం నుండి తప్పించే వైద్య విధానాలు' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ స్థాయి సదస్సులో తాను వైద్య విధానాలు గురించి తెలియచేసినట్లు తెలిపారు. హార్టు వైఫల్యం చెందడానికి రక్తపోటు, మధుమేహం, గుండెరక్తనాళాల్లో పూడికలు, సైలెంట్ హార్ట్ ఎటాక్ వ్యాధి ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారను. ఈ రోగుల్లో ఆయాసం, నీరసం, నిస్సత్తువ, అలసట, కనీస వ్యాయామం లేకపోవడం, శారీరక శ్రమ చేయలేకపోవడం, కాళ్లలో, పొట్టలో వాపు, నీరు చేరడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. కొన్ని ప్రత్యేకమైన అత్యాధునికమైన డివైజ్‌ల ద్వారా, క్లిష్టతరమైన కరొనరి ఇంటర్వెన్షన్ ప్రక్రియల ద్వారా హార్ట్ ఫెయిల్యూర్ రోగులకు ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ హార్ట్ ఫెయిల్యూర్ వ్యాధి నిర్ధారణ కోసం విజయవాడ, గుంటూరు, ఒంగోలులో ఆస్టర్ రమేష్ హాస్పటల్స్‌లో అత్యాధునిక వైద్య పరీక్షలైన సిటి క్యాల్షియం స్కోర్, సిటి యాంజియోగ్రామ్, కార్డియాక్ ఎంఆర్ఐ వంటి పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ సోమనాథ్, డాక్టర్ హరిత, డాక్టర్ అనూప్, ప్రత్యేక ఎక్మో స్పెషలిస్టు డాక్టర్ బికాస్ సాహూ, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ ధరణీంధ్ర, బిజినెస్ డెవలప్‌హెంట్ హెడ్ డాక్టర్ వై.కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

ఆస్టర్ రమేష్ హాస్పటల్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ రమేష్

మాట్లాడుతున్న ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.